# కాంగ్రెస్ నాయకుల సంబురాలు

పెంబి, డిసెంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సల్లా స్వప్నిల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, తులాల శంకర్, భుమేశ్, స్వామి పాల్గొన్నారు.

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్, డిసెంబర్ 3 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో,అలాగే ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మా బొజ్జు గెలువడంతో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నృత్యాలు చేస్తూ, పటాకులు కాలుస్తూ సంబురాలు చేసుకున్నారు. నాయకులు, కార్యరకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**సిరికొండలో..**

ఇచ్చోడ, డిసెంబర్ 3 : ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జు ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఇమామ్, కాంగ్రెస్ నాయకులు రామారావ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

**ఆదివాసీల ఆధ్వర్యంలో..**

ఇంద్రవెల్లి, డిసెంబర్ 3 : ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వెడ్మ బొజ్జు పటేల్ గెలుపొందడంతో మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో ఆదివాసీలతోపాటు నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కుమ్రం భీం విగ్రహం ఏర్పాటు స్థలం వద్ద నివాళులర్పించారు. అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని నివాళులర్పించారు. మండలకేంద్రంలో పటాకులు కాలుస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఆదివాసీ గ్రామాల్లో డోల్ సన్నాయిలు వాయిస్తూ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెస్లాపూర్ రాయిసెంటర్ సార్ మేడి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, ఆదివాసీలు నాగ్‌నాథ్, సోయం రాందాస్, మడావి లచ్చుపటేల్, ఆనంద్ రావ్, బోజ్జు, అంబాజీ, మానిక్‌రావ్, దళిత నాయకులు నాగోరావ్, విఠల్, బాబాసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడ : మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు



దస్తురాబాద్ : సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

# ఖానాపూర్ ఎమ్మెల్యేగా బొజ్జు పటేల్

కడెం, డిసెంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం నిర్మల్‌లోని పాలిటెక్నిక్ కళాశాలలో లెక్కింపు నిర్వహించారు. ఖానాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన 8 మండలాలకు మొత్తం 305 బూత్‌లుండగా, 172412 ఓట్లు పోల్ కాగా, వాటిని 22 రౌండ్ల వారీగా లెక్కించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్‌నాయక్ 4703 స్వల్ప తేడాతో ఓడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థి బొజ్జు పటేల్ గెలుపొందాడు. రౌండ్ల వారీగా

**బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్, అధిక్యం**

1. 2867, 1610, 3814, 947 కాంగ్రెస్
2. 2147, 1940, 3336, 1189 కాంగ్రెస్
3. 2660, 1532, 3183, 523 కాంగ్రెస్
4. 1975, 921, 3234, 1259 కాంగ్రెస్
5. 1990, 1873, 3065, 1075 కాంగ్రెస్
6. 2051, 3263, 2563, 700 బీజేపీ
7. 2256, 1992, 2835, 579 కాంగ్రెస్
8. 1696, 2816, 2056, 760 బీజేపీ
9. 2145, 1040, 2913, 768, కాంగ్రెస్
10. 1987, 2309, 2767, 458 కాంగ్రెస్
11. 2326, 2700, 1471, 374 బీజేపీ
12. 2953, 2602, 3154, 201 కాంగ్రెస్
13. 3206, 2728, 2864, 342 బీఆర్‌ఎస్
14. 2913, 2793, 2432, 120 బీఆర్‌ఎస్
15. 2364, 1994, 2011, 353 బీఆర్‌ఎస్
16. 1623, 2031, 1403, 371 బీజేపీ
17. 3493, 3442, 1949, 51 బీఆర్‌ఎస్
18. 3378, 4099, 1766, 721 బీజేపీ
19. 2791, 3118, 2773, 327 బీజేపీ
20. 2296, 2691, 3164, 473 కాంగ్రెస్
21. 2277, 2274, 275 474 కాంగ్రెస్
22. 2527, 1750, 2706, 179 కాంగ్రెస్

# కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మారు

- ప్రజలకు రుణపడి ఉంటా
- నిర్మల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ) : ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మారని నిర్మల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిర్మల్‌లోని కౌంటింగ్ హాలు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తప్పుడు వాగ్దానాలను నమ్మిన ప్రజలు ఆ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లేశారని తెలుస్తున్నదన్నారు. కానీ కాంగ్రెస్‌కు ప్రజలను మోసం చేయడం వెన్నతో పెట్టిన విద్య అని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్న గ్యారెంటీ లేదన్నారు. ఏడాదిలోగా కాంగ్రెస్ పార్టీ నైజం ఈ రాష్ట్ర ప్రజలకు తెలిసిపోతుందని, భవిష్యత్‌లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీ మాత్రమేనన్నారు. కాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం ఎం తో సంతోషాన్నిచ్చిందన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. తనపై ఎంతో విశ్వాసం ఉంచి భారీ మెజార్టీని కట్టబెట్టిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా..

- అంగన్‌వాడీ కేంద్రాల కీలక పాత్ర
- పిల్లలకు చదువు-ఆరోగ్యం అందించే నేస్తాలు
- ఆట పాటలతో విద్యాబోధన - సంపూర్ణ ఆరోగ్యం
- చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ
- అనారోగ్య లోపాలను గుర్తించి పౌష్టికాహారం పంపిణీ



అంగన్‌వాడీ కేంద్రం



భోజనానికి ముందు పిల్లల చేతులు కడుగుతున్న టీచర్

కుభీర్, డిసెంబర్ 3 : అప్పటి అంగన్‌వాడీ కేంద్రాలు అలంకార ప్రాయంగా ఉండేవి. చిన్నారులను ప్రైవేటు పాఠశాలలకు పంపించి వేలకు వేలు ఫీజులు చెల్లించేవారు. బీఆర్‌ఎస్ పాలనలో అంగన్‌వాడీ కేంద్రాలకు ఊపిరి పోసింది. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత స్త్రీ శిశు సంక్షేమ శాఖను బలోపేతం చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదై ఉంటుంది. బరువు తక్కువ, రక్త హీనత, పెరుగక పోవడం, ఇతర సమస్య లన్నింటిపై దృష్టి సారిస్తున్నారు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆర్‌బీఎస్‌కే ద్వారా నిర్వహించే క్యాంపుల్లోనూ చిన్నారులకు పరీక్షలు చేయిస్తున్నారు. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా ఆరు నెలల నుంచి మూడేళ్ల లోపు చిన్నారులు, 3-6 ఏళ్ల లోపు పిల్లలకు బాలామృతం, గుడ్డు, రోజు విడిచి రోజు ఆకు కూరలు వంటి పౌష్టికాహారం అందిస్తున్నాయి.



కుభీర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం చేస్తున్న చిన్నారులు

**ప్రీస్కూల్ విద్యకు ప్రాధాన్యం..**

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పుడు ప్రతి టీచర్ ఇంగ్లీషులో పిల్లలకు ప్రీస్కూల్ విద్య బోధిస్తున్నారు. బోధనా పరికరాలు, అట్టముక్కలతో చేసిన అక్షరాలను వినియోగించి ఆరేళ్లు దాటే లోపు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీకి సమానమైన విద్యను అందించి వారిని 1వ తరగతికి సిఫారసు చేస్తున్నారు.

**-సేవలన్నీ ఆన్‌లైన్‌లో నిక్షిప్తం**

గతంలో అంగన్‌వాడీ సేవలు మాన్యువల్‌గా ఉండేవి. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సేవను ఆన్‌లైన్ చేసింది. అందుకు గాను అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందించింది. దీంతో పాటు వారికి ప్రత్యేక శిక్షణను ఐసీడీఎస్ అధికారులు అందించారు. ఉమ్మడి పాలనలో అరకొర వసతులతో కొట్టుమిట్టాడిన కేంద్రాలు సొంత భవనాలు, కొన్ని చోట్ల ప్రభుత్వ పాఠశాలల్లోని ఒక గదిలో నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ అంగన్‌వాడీ కేంద్రం నిర్మించుకునేందుకు స్థలం ఇస్తే నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది. కేంద్రాలతో పలకలు, బలపాలతో పాటు పుస్తకాలు సైతం అందుబాటులోకి వచ్చాయి.



గుడ్డు, అన్నం, కూర వంటకాలు..

**ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి..**



పిల్లల ఆరోగ్య సంరక్షణతో పాటు అంగన్‌వాడీ టీచర్లు చదువు పైనా దృష్టి సారిస్తు న్నారు. అక్షరాలు రాయలేని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చేస్తున్నారు. రక్త హీనత, పోషకాహార లోపంతో బరువు తక్కువ ఉన్న పిల్లలకు బాలామృతం, గుడ్డు అందించడంతో పాటు వైద్యుల సలహాలను వారి తల్లిదండ్రులకు వివరిస్తున్నాం. నెల నెలా వారిలో కలిగే మార్పులను నమోదు చేస్తున్నారు. ఆటల పాటలతో విద్య బోధిస్తున్నారు. మూడు నెలలకు ఒక సారి వారి పురోగతిపై ప్రోగ్రెస్ రిపోర్టు అందజేస్తారు.

**- నాగలక్ష్మి, సీడీపీవో, భైంసా**